కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

సర్పంచ్ జోజికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

అడ్డగూడూరు, నవంబర్ 23 : కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో గురువారం ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోలెబోయిన లింగయ్యయాదవ్ సర్పంచ్ జోజితో పాటు అదే గ్రామానికి చెందిన పలువురిని నాయకులను ప్రచార రథంపైకి ఆహ్వానించారు. అందులో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఖమ్మంపాటి కుమార్ కూడా ఉన్నాడు. కుమార్ ప్రచార రథంపైకి రావడంతో సర్పంచ్ జోజితో పాటు ఆయన కుమారుడు కుమార్‌ను ప్రచార రథం పైనుంచి నెట్టివేశారు. దాంతో ఆయన అనుచరులు సర్పంచ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు సముదాయించడంతో ర్యాలీ కొనసాగింది. అనంతరం చౌరస్తా వద్ద కుమార్ మరోమారు ప్రచార రథంపైకి ఎక్కగా సర్పంచ్ జోజి, ఆయన కుమారుడు కుమార్‌ను మళ్లీ నెట్టారు. కిందపడ్డ కుమార్ స్పృహ తప్పాడు. దాంతో సూర్యాపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఎడమ చేయి విరిగినట్లు సమాచారం. ఇదంతా మందుల సామేల్ ఎదుటనే జరుగడం కొసమెరుపు.

ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు

అడ్డగూడూరు, నవంబర్ 23 : మండల వ్యాప్తంగా 80 సంవత్సరాలు దాటినవారు, దివ్యాంగులు 23 మంది ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. దాంతో గురువారం ఎన్నికల అధికారులు దరఖాస్తుదారుల ఇండ్ల వద్దకు వెళ్లి ఓట్లు స్వీకరించారు.

గడప గడపకూ సంక్షేమం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

అర్వపల్లి : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు

తిరుమలగిరి, నవంబర్ 23 : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమం అందినట్లు బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు గంట సతీశ్‌రెడ్డి, లింగయ్య, గంట శ్రీనివాస్‌రెడ్డి, తులసి నర్సయ్య, ఉప్పలయ్య, నొనతం మహేశ్ అలాగే మండలంలోని మర్రికుంటతండా పంచాయతీకి చెందిన ధరావత్ రమేశ్, సాగర్, రాజేందర్, సైదులు, నరేశ్, మహేందర్, శేఖర్, సతీశ్, వీరన్న, సుధాకర్, నెహ్రూ, యాకూబ్‌తో పాటు పలువురు నాయకులు తిరుమలగిరిలోని నివాసంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వాదరందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, సర్పంచ్ దేవానాయక్, దూపటి రవీందర్, కో ఆప్షన్ సభ్యుడు మౌలానా పాల్గొన్నారు.

అర్వపల్లి : సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి అండగా ఉండేందుకు వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. మండలంలోని అడివెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలకుంట్ల జానయ్య, అంజయ్య, కృష్ణ, దుర్గయ్య, వెంకన్న, రాము, లాజర్, భాగ్యరాజ్, నరసింహతో పాటు మరికొందరు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

నేడు అర్వపల్లిలో ఎమ్మెల్యే కిశోర్ ఎన్నికల ప్రచారం

అర్వపల్లి : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పర్సాయపల్లి, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

మరింత అభివృద్ధికి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మోత్కూరు, నవంబర్ 23 : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సతీమణి కమల అన్నారు. ప్రజలు మరోమారు ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గురువారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రతి నిత్యం ప్రజల మధ్యన ఉంటూ నియోజక వర్గం అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నట్లు చెప్పారు. మరింత అభివృద్ధి కోసం మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆరెగూడెంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు లెంకల సుజాత, పురుగుల వెంకన్న, రైతు బంధు జిల్లా కమిటీ సభ్యురాలు దబ్బెటి శైలజ, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత, కమల, ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకూ వివరిస్తూ మూడోసారి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని తాళ్లసింగారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చూడి లింగారెడ్డి, నాయకులు తాడూరి లింగయ్య, తాడూరి సైదులు, మట్టిపెల్లి గంగయ్య, పన్నాల సైదిరెడ్డి, యాగగిరి, సైదులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని జాజిరెడ్డిగూడెం, కుంచమర్తి, సూర్యానాయక్‌తండా, బొల్లంపల్లి, కాసర్ల పహాడ్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, దానం సుజాతాయాదగిరి, ఎంపీటీసీ కనుకు పద్మాశ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేశ్, గోసుల విజయ్‌కుమార్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, ప్రభు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

తుంగతుర్తి : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు అన్నారం, వెలుగుపల్లి, గొట్టిపర్తి, కొత్తగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గోపగాని రమేశ్, గోపగాని శ్రీను, గునగంటి సంతోశ్, చెరుకు పరమేశ్, ఎల్లబోయిన భిక్షం, తునికి సాయిలు, తునికి లక్ష్మి, దొంగరి శ్రీను పాల్గొన్నారు.

మోత్కూరులో కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమల

నాగారం : నాగారం, వర్ధమానుకోట, శాంతినగర్, ఫనిగిరి, ఈటూరు, నరసింహులగూడెం, పస్తాల, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కిశోర్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి రావుల వెంకన్న, గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : అన్నారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నాగారం : ఈటూరులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దిరాల : చిననెమిల గ్రామంలో కారు గుర్తును చూపించి ఓటు అడుగుతున్న వెంకన్న

మోత్కూరు : ఆరెగూడెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి

అర్వపల్లి : కుంచమర్తిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

నూతనకల్ : తాళ్లసింగారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి